
మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త


## ఎన్నికలు ఎప్పుడొచ్చినా నిర్వహించేందుకు ఏర్పాట్లు

### ఎంపిడివో యాదగిరి

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):**
ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని జగదేవ్‌పూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.యాదగిరి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎంపిటిసి, జెడ్‌పిటిసి డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై నాయకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిటిసి, జెడ్‌పిటిసి డ్రాఫ్ట్ పోలింగ్‌స్టేషన్ వివరాలను పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీలలో ప్రదర్శించాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంపల్లి కరుణాకర్, బిఆర్‌ఎస్ నాయకులు కొత్త కవిత శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఐలయ్య యాదవ్, సిపిఎం నాయకులు కృష్ణమూర్తి, నాయకులు బాలరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందమైన చేతి రాతతో భవిష్యత్తుకు పునాది

### చేతి రాత నిపుణులు అజాజ్ అహ్మద్

**టేక్మాల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** అందమైన చేతిరాతతో, చదువు భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని ప్రముఖ చేతి రాత నిపుణులు అజాజ్ అహ్మద్ అన్నారు. గురువారం కుసంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ లలో అద్భుతమైన చేతి రాత అభివృద్ధిపై ప్రముఖ చేతి రాత నిపుణులు అజాజ్ అహ్మద్ అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల రాతను మార్చటం కష్టం కావచ్చు కానీ చేతి రాత అందంగా మార్చుకోవడం సులభమని అంతేగాక అందమైన చేతిరాత ద్వారా మనలోని ప్రతిభను మెరుగుపరుచుకోవచ్చని తద్వారా మన భవిష్యత్తును అందంగా మార్చుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఇటు పాఠశాలకు, అటు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మల్లేశ్వరి, శంకర్, రమేష్, మురళి, సుభాష్, సిఆర్. మొగులయ్య, మల్లేశం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ రూపేష్ చెన్నూరి

## ప్రణాళికబద్ధంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : ఎస్‌పి రూపేష్ చెన్నూరి

**జహీరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** యువత విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యసాధనకు కృషిచేస్తూ జీవితంలో ఉన్నతులుగా ఎదగాలని జిల్లా ఎస్‌పి సిహెచ్.రూపేష్ చెన్నూరి సూచించారు గురువారం పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శెట్కార్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన యంగ్‌తరంగ్ ఉత్సవ్ కార్యక్రమానికి ఎస్‌పి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రణాళిక బద్దంగా, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్ నేరాలు అరికట్టేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉన్నతులుగా బతికేందుకు విద్య ఎంతో అవసరం అని గుర్తు చేశారు. సింగర్ మౌనికయాదవ్ ఆట పాటలతో సభికులను అలరించారు. కార్యక్రమంలో పట్టణ సిఐ శివలింగం, ఎస్ఐ కాశీనాథ్, ప్రిన్సిపల్ సిహెచ్ హరికుమార్, డైరెక్టర్ వెంకటరామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు నందుగౌడ్, నర్సింలు, దత్తు, రమేష్, లావణ్య, నిఖిత, ఇర్షద్, సుల్తానా సల్మా ఉనిసా, కీర్తి, నవీన, శిరీష, శ్వేత, దీపిక, సురేష్, ప్రయాంక, పాల్గొన్నారు.

### తోర్నాల పాలిటెక్నిక్ కళాశాలలో

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**



జో్యతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

వ్యవసాయ పాలిటెక్నిక్ రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు సిద్దిపేట జిల్లాలోని తోర్నాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల వేదిక అయింది. క్రీడలను వ్యవసాయ విశ్వవిద్యాలయం డిఎస్ డాక్టర్ సిహెచ్ వేణుగోపాల్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలనచేసి జెండా ఏపిఇ క్రీడలను ప్రారంభించారు. కళాశాలలో జరుగుతున్న పోటీలలో పోటాపోటీగా తలపడుతున్నారు. 2015లో ఏర్పాటు చేసిన ఈ కళాశాలలో తొలిసారి రాష్ట్ర స్థాయి క్రీడాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని కంపాసాగర్, పాలెం, మాల్తుమ్మెద, జోగిపేట, తోర్నాల, రుద్రురు, మధిర, కంది, జమ్మికుంట, బసంతపూర్, నారాయణపేట కళాశాలల నుంచి 211 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. వాలీబాల్ టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, త్రో బాల్, టెన్నికాయిట్, రన్నింగ్, జావలిన్ త్రో, వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. కళాశాల అవరణలో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ముగ్గుల పోటీలు, పాటలు, నృత్య పోటీలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ ఉప సంచాలకులు డాక్టర్ ఉమారెడ్డి, యూనివర్సిటీ క్రీడా పోటీల పరిశీలకులు సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి టి.రాధిక, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా చదవాలి అత్యుత్తమ ఫలితాలు సాధించాలి : డిఈవో


విద్యార్థుల ప్రగతి తెలుసుకుంటున్న డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి

**కోహెడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ప్రణాళికబద్ధంగా చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని డిఈవో శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని శనిగరం, తంగళ్లపల్లి, కేజీబీవీ, గుండారెడ్డిపల్లి, కూరేళ్ల, లంబాడి తండా, ధర్మసాగర్‌పల్లి పాఠశాలలను సిద్దిపేట డిఈవో శ్రీనివాస్ రెడ్డి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల్లో విద్యార్థుల పఠనాభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పరిశీలించారు. పాఠశాలల్లో నిర్వహిస్తున్న పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అపార్‌కార్డులపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఎండిఎం యాప్ లో ప్రతిరోజు విద్యార్థుల సంఖ్యను నమోదు చేయాలని ఎఫ్‌ఆర్‌ఎస్ ఆఫ్‌లో విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ చేయాలని అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రతి రోజు పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతతో విద్యార్థులకు అందించాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. తరగతులు నిర్వహించే సమయంలో అల్పాహారం అందించాలన్నారు. ప్రతి విద్యార్థి టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలుపాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, హెచ్‌ఎంలు సరళ, పద్మ, ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, వేణుకుమార్, బాల్‌రెడ్డి, కన్యాకుమారి, శైలజ, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్, రాజమౌళి, తేజ, రవళి, రజిత, కృష్ణవేణి, సిఆర్పిలు రాజేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిరుత దాడిలో లేగదూడ మృతి

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** చిరుత దాడిలో లేగదూడ మృతిచెందిన సంఘటన రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దాసరి పెద్ద ఎల్లయ్య పొలం వద్ద ఉన్నటువంటి లేగదూడను చిరుతపులి దాడి చేసి హతమార్చడం జరిగింది. కానీ అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి రాలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**
గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో స్టేజ్-2 అధికారుల పాత్ర కీలకమని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచి ఎన్నికలకు సంబంధించి స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని, గ్రామ పంచాయతీ ఎన్నికలలో స్టేజ్-2 అధికారులు కీలకంగా వ్యవహరించాలని, ఆయనే కౌంటింగ్ చేసి ఫలితాలు ప్రకటించే అధికారిగా ఉంటారన్నారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు, కౌంటింగ్ రోజు నిబద్ధతతో పనిచేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించుకోవాలని, పోలింగ్ కేంద్రాలను పరిశీలించుకుని మౌలిక వసతులు సరిగా ఉన్నాయా, లేదా, లేకపోతే సంబంధిత ఎంపీడీవో దృష్టికి తీసుకునికెళ్లి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు. రెండోరోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్‌లతో విధులు నిర్వహించే వారితో వెళ్లి పోలింగ్ కేంద్రాల్లో ఉండి మరుసటి రోజు ఎన్నికల నిర్వహించుకుని వార్డ్ వైజ్ కౌంటింగ్, సర్పంచి కౌంటింగ్ చేసి ఉప సర్పంచిని ఎన్నిక చేసుకోవాల్సి ఉంటుంది అన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ వార్డ్ మెంబర్స్, సర్పంచి ఎంపికలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పక్కా ప్రణాళికతో వ్యవహరించాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డీపీవో యాదయ్య, విద్యాశాఖ అధికారి రాధాకిషన్, సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత స్టేజ్-2 అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని నిలిపివేసేవరకు ఉద్యమించాలి

### ఎమ్మెల్యే సునీతారెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**
నర్సాపూర్ అటవీ ప్రాంతంలో నిర్మిస్తున్న డంపింగ్‌యార్డుకు టిఆర్‌ఎస్ ప్రభుత్వమే అనుమతులు ఇచ్చింది అనడంలో ఎలాంటి వాస్తవం లేదని పేర్కొంటు నర్సాపూర్ ప్రాంత అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ అభివృద్ధి నిరోధకులుగా మారకూడదని కాంగ్రెస్ నాయకులకు సూచిస్తూ అదే విధంగా నర్సాపూర్ పట్టణానికి మంజూరైన టూరిజం హోటల్ అర్బన్ పార్క్ కాటేజీలు పలు అభివృద్ధి పనులు నిలిపి వేయకుండా పార్టీల కతీతంగా అందరం కలిసికట్టుగా ప్రాంత అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్‌లోని ఆమె నివాసంలో మాట్లాడుతూ నర్సాపూర్ అటవీ ప్రాంతంలో నిర్మిస్తున్న డంపింగ్ యార్డుకు టిఆర్‌ఎస్ ప్రభుత్వమే అనుమతులు ఇచ్చింది అనడంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. అంతకుముందు 2008-09 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ ప్రాంతానికి డంపు యార్డ్ కు భూమిని కేటాయించినట్లు ఆమె తెలిపారు. డంపుయార్డ్‌తో నర్సాపూర్ నియోజకవర్గానికి శాపంగా మారుతుందని పచ్చని అడవిలో చిచ్చు పెట్టినట్లు అవుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం రాజకీయాలకతీతంగా పార్టీలన్నీ ఏకమై డంపుయార్డ్‌ను నిలిపివేసేంతవరకు ప్రజలు విద్యార్థులు యువతి యువకులు అందరూ కలిసి కట్టుగా పోరాటం సాగించాలని ఆమె అన్నారు. అంతేగాక అన్ని రాజకీయ పార్టీలు కలిసి జేఏసీ (జాక్) ఏర్పాటుచేయాలని దీనితో డంపుయార్డ్‌ను రద్దు కోసం ఉద్యమించాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నర్సాపూర్ నియోజకవర్గానికి నర్సాపూర్ మున్సిపాలిటీకి వచ్చిన అభివృద్ధి నిధులను నిలిపి వేసిందని ఆమె మండిపడ్డారు. ఇప్పటికైనా విమర్శలు మాని పార్టీలకతీతంగా అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. డంపు యార్డు ను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రులను కలసి విజ్ఞప్తి చేశామని తెలిపారు. డంపు యార్డు తో వన్యప్రాణులకు నష్టంకలుగుతుందని అదేవిదంగా త్రాగునీరు గాలి కలుషితమై ప్రజలకు ఈ డంపింగ్ యార్డ్ పెనుముప్పుగా మారనుందని అన్నారు. ఈ మేరకు అడవిని అందరం కలిసి కాపాడుకుందామంటూ డంపు యార్డు రద్దు చేసివరకు వరకు ఉద్యమించాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నయీముద్దీన్, సత్యంగౌడ్, నడిపి లావణ్య రవి, రాజేశ్, జితేందర్‌రెడ్డి, మానయ్య, శ్రీనివాస్‌రెడ్డి, షేక్ హుస్సేన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సగర శంఖారావాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా సగర సంఘం ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సగర

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ః**
ఈనెల 16వ తేదీన నాగర్ కర్నూల్‌లో నిర్వహించే "సగర శంఖారావం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా సగర సంఘం ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సగర పిలుపునిచ్చారు. గురువారం నాడు ఆయన మాట్లాడుతూ సగరుల హక్కుల సాధనకోసం తెలంగాణ సగర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లానుండి పెద్ద ఎత్తున సగరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సగరుల హక్కుల సాధనకోసం గళం విప్పడానికి భారీ ఎత్తున సభ నిర్వహిస్తున్నామని, అందుకు ప్రతి ఒక్కరు కంకణబద్దులై పోరాటానికి సిద్దం కావాలన్నారు. ఈ సభ ద్వారా తెలంగాణలోని సగరుల సత్తాచూపాలని తద్వారా సగరులకు దక్కాల్సిన ఫలాలు దక్కుతాయన్నారు.

ముఖ్యంగా సగరులను బీసీ డీ నుండి ఏ లోకి మార్చాలని, సగర ఫెడరేషన్‌ను కార్పోరేషన్‌గా మార్చి, నిధులు కేటాయిస్తూ పాలకమండలిని ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులకు అత్యధిక సీట్లు ఇవ్వాలని, భవన నిర్మాణ రంగంపై ఆధారపడిన తమకు కార్మిక సంక్షేమ మండలి చైర్మెన్‌గా సగరున్నే నియమించాలని, భవన నిర్మాణ పనులలో జరిగే ప్రమాదం వల్ల సంభవించే వైకల్యానికి 10 లక్షల రూపాయలు, మరణానికి 25 లక్షల రూపాయలు పరిహారంగా చెల్లించాలనే తదితర డిమాండ్‌లను ప్రభుత్వానికి తెలిసే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. కావున మెదక్ జిల్లాలో సగరులు ఉండే ప్రతి గ్రామంనుండి సగర పెద్దలు, యువకులు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి సగరుల సత్తా చాటాలని పిలుపునిచ్చారు.


శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న స్టేజ్ 2 ఆఫీసర్‌లు

## నర్సాపూర్‌లో స్టేజ్ 2 ఆఫీసర్లకు శిక్షణ

**నర్సాపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**
నర్సాపూర్‌లోని ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా స్టేజ్ 2 ఆఫీసర్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ తరగతులలో ఉదయం కుల్చారం, కౌడిపల్లి, చిల్లపచేడ్ మండలానికి సంబంధించిన స్టేజ్ టు ఆర్ ఓలు పాల్గొనగా మధ్యాహ్నం నర్సాపూర్ స్టేజ్ టు ఆర్ఓ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా స్టేజ్ 2 ఆఫీసర్లకు విధులు, విధినాలు ఏలా నిర్వహించాల్లో వారికి శిక్షణను ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో నరసాపూర్ ఆరీడవో మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో మధులత, డిఎల్‌పిఓ సాయిబాబ, స్టేజ్ 2 ఆఫీసర్లు పాల్గొన్నారు

# డంపింగ్ యార్డు ఏర్పాటును నిలిపివేయాలి

### గుమ్మడిదల, నల్లవల్లి సభలలో సిపిఎం నాయకులు రాజయ్య


మాట్లాడుతున్న సీపీఎం నాయకులు రాజయ్య

**గుమ్మడిదల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**
గుమ్మడిదల, నల్లవల్లిలో పదిరోజులుగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో గురువారం సీపీఎం నాయకులు కె.రాజయ్య పాల్గొని డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా మద్దతుగా తెలిపారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ పదిరోజుల నుంచి 13 గ్రామాలలో ప్రజలు చేస్తున్న పోరాటం అభినందనీయమన్నారు. ప్రజలు ఉద్యమిస్తుంటే జిల్లా కలెక్టర్ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. వెంటనే కలెక్టర్ ప్రజలతో మాట్లాడాలని, గ్రామ సభలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ ప్రాంతంలో ఉన్న పోలీస్ చెక్ పోస్ట్‌లను వెంటనే ఎత్తివేయాలని ఆయన ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యయుతంగా, శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తారని, ఇప్పటివరకు అలాగే చేశారని, భవిష్యత్తులోనూ అలాగే చేస్తారని తెలిపారు. అందుకే వెంటనే పోలీస్ చెక్ పోస్ట్‌లను ఎత్తివేయాలన్నారు. అడవిలో పశువులు మేస్తే, కట్టెలు తెచ్చుకున్నా కేసులు పెట్టే ఫారెస్ట్ అధికారులు ఏకంగా డంపింగ్ యార్డ్ కోసం రోడ్డు వేస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఫారెస్ట్ చట్టాన్ని తుంగలో తొక్కిన డీఎఫ్‌వోపై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పీసీబీ అధికారులు అవినీతిమయమయ్యారని, సూట్ కేసులకు అలవాటు పడ్డారని, వాళ్ళు ఏ ఒక్క గ్రామాన్ని కూడా ఎందుకు సందర్శించలేదని అన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు డంప్ యార్డ్‌కు అనుకూలంగా రిపోర్ట్ ఇస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు, ఈ ప్రాంతంలో డంప్‌యార్డు వస్తే కాలుష్యం అవుతుందని, వాయు కాలుష్యం, భూగర్భ జలాలు, చెరువులు తాగునీరు మొత్తం కాలుష్యం అవుతాయని, రాబోయే తరాలు వికలాంగులుగా పుడతారని ఆయన అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజా పోరాటాలు కనిపించడం లేదా అని అన్నారు. ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని రాజయ్య తెలిపారు. కనీసం ఒక్క జిల్లా అధికారి ఎందుకు పర్యటన చేయడం లేదని, ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రజలు బాధలతో రోడ్ల మీదకు వచ్చి నిరసన చేస్తుంటే కంటికి కనిపించడం లేద ఆని సూటిగా ప్రశ్నించారు. గ్రామ ప్రజలు ఆందోళన చెందుతుంటే గ్రామాలలో సభలు ఎందుకు నిర్వ హించడంలేదని, ప్రజలకు వాస్తవాలు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. గ్రామసభలు పెట్టకుండా, ప్రజలకు వాస్తవాలు చెప్పకుండా డంపు యార్డ్‌ను ఆగ మేఘాల మీద పోలీసుల ద్వారా బందోబస్తు పెట్టి నిర్మిస్తున్నారంటే ఏదో దాగి ఉందని అర్థమవుతుందన్నారు. ఏ సమస్యలేకపోతే ఇంత పోలీసు నిర్బంధం ఎందుకని ప్రశ్నించారు. గ్రామాలలో ఎందుకు గ్రామసభలు పెట్టి ప్రజలను చైతన్యం చేయలేదని, ఉన్న విషయాలు ఎందుకు వివరించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ నాయకులు శ్రీధర్, హుస్సేన్, రవి, నరసింహ గౌడ్, నర్సాపూర్ ఏరియా సీపీఎం ఎం కార్యదర్శి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు వెంకటరెడ్డి

## పార్టీ ఫిరాయింపుల నిరోధానికి పటిష్ట చట్టం రావాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** పార్టీ ఫిరాయింపులను నిరోధించేందుకు పటిష్ట చట్టం రావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి అన్నారు. గురువారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన పై రీ సర్వే చేయడం మంచి పరిణామమని సర్వేలో పాల్గొనని వారంతా సర్వేలో పాల్గొని వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. కులగణన సర్వే పూర్తి అయిన తర్వాత జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఎన్నికల్లో ఉచిత హామీలు మంచి కాదని రాజకీయ లబ్ధి కోసమే ఉచితాల హామీ ఇస్తున్నారని తెలిపారు. అనంతరం వాటిని అమలు చేయడం లేదన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వేదిక సామాజిక తనిఖీ

### రూ.48 వేల జరిమానా.. రూ. 66 వేల రికవరీకి ఆదేశాలు


సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మండలంలోని 25 గ్రామాల్లో చేపట్టిన జాతీయ ఉపాధి హామీ పథకంలో అభివృద్ధి పనులకుగాను గురువారం చిన్నకోడూరు ఎంపిడిఓ కార్యాలయం వద్ద 15వ ప్రజా వేదిక సామాజిక తనిఖీ ఎంపిడివో జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో అడిషనల్ డిఆర్‌డిఎ పిడి బాలకిషన్, ఎపిడి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో ఆయా గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా నాలుగు కోట్ల 93 లక్షల అభివృద్ధి పనులపై సామాజిక తనిఖీ చేపట్టారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో కొన్ని అవకతవకలు జరిగాయని ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు రూ.48వేల జరిమానా చెల్లించాలని అలాగే రూ.66 వేల రికవరీ చేయాలని అడిషనల్ డిఆర్‌డిఎ పిడి బాలకిషన్ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపివో సోమిరెడ్డి, ఎపిఓ స్రవంతి, ఇంచార్జి ఈసీ రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు లింగంపల్లి రవి, కిష్టారెడ్డి, సురేష్, నాగలక్ష్మి, ఈసీ శివ, ఫీల్డ్ అసిస్టెంట్లు కనకయ్య, రాములు, రాజు, ఆశయ్య పాల్గొన్నారు.

## కులగణనలో విఫలమైన కాంగ్రెస్ : వై నరోత్తం

**జహీరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ ప్రభుత్వం సకల జనుల సర్వే జరిపితే బిసిల జనాభా 51 శాతం రాగా కాంగ్రెస్ ఇటీవల చేపట్టిన కులగణనలో 46.25 శాతం వచ్చిందని, బిసిలకు కాంగ్రెష్ అన్యాయం చేసేందుకే తగ్గించి చూపిందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం ఆరోపించారు. కులగణనను కాంగ్రెస్ ప్రభుత్వం రీ సర్వే చేస్తామనడం వారి విఫలం అయ్యారని రుజువుచేస్తోందని గుర్తు చేశారు. కాంగ్రెస్‌పై ప్రజా వ్యతిరేకం పెరిగిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ ఓటమి తప్పదని గ్రహించినందుకే ఎన్నికలు పోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో పాలన కుంటుపడిందని, గ్రామాలకు వచ్చే కేంద్రం నిధులు రాక గ్రామాల్లో ప్రజలు అవస్థలు పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు శికారి శ్రీనివాస్, నాయకులు జి నర్సింలు, శివకుమార్, మలశెట్టి, యస్ శ్రీనివాస్, బి విఠల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం

## చోరీలకు పాల్పడుతున్న ముగ్గురిని పట్టుకున్న గ్రామస్థులు

**పుల్‌కల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో కొన్నిరోజులుగా చోరీలకు పాల్పడుతున్న ముగ్గురిని పెద్దారెడ్డిపేట గ్రామస్థులు గురువారం తెల్లవారుజామున పట్టుకున్నారు. వీరిని గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కట్టేసి పుల్‌కల్ పోలీసులకు సమాచారం అందించారు. దొంగల ముఠాను (ఇద్దరు యువకులు, ఒక మహిళ) కర్ణాటకకు చెందినవారుగా గుర్తించారు. 10 రోజులుగా పెద్దరెడ్డిపేట, మంతూర్, రాయిపాడు శివారుల చోరీలు చేస్తూ వస్తున్నారు. పెద్దారెడ్డిపేటలో బుధవారం రాత్రికి అనుమానాస్పదంగా తిరుగుతున్న వీరిని పట్టుకుని నిలదీయగా అసలు తతంగం వెలుగులోకి వచ్చింది. వట్‌పల్లిలో బుధవారం రెండు ద్విచక్ర వాహనాలపై వచ్చి అందోలు మండలం నేరేడు గుంట చౌరస్తాలోని ఓ దుకాణం తాళాలు పగలకొట్టి దుకాణంలోని 2 గ్యాస్ సిలెండర్‌లు, నగదును చోరీ చేసినట్లు గ్రామస్థులకు దొంగల తెలిపారు. మధ్యాహ్నం సమయంలో దొంగల ముఠా గ్యాస్ స్టవ్ రిపేర్ చేస్తామని, మరొకరు ఇంటి తాళాలు, బీరువా తాళాలు రిపేర్ చేస్తామంటూ గ్రామాల్లో రెక్కీలు నిర్వహించి తాళం వేసిన ఇండ్లను ఎంచుకుని చోరీలకు పాల్పడటం ఈ దొంగల స్టైల్‌గా చెప్పుకోవచ్చు. పెద్దారెడ్డిపేట యువకులు బృందాలుగా విడిపోయి గ్రామంలో రాత్రులు, తెల్లవార్లు తిరుగుతుండగా గురువారం తెల్లవారుజాము అనుమానాస్పదంగా తిరిగాడుతున్న దొంగల ముఠాను పట్టుకుని పోలీసులకు అప్పగించారు.



ప్రజల చేతికి చిక్కిన దొంగల ముఠా

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలి

**సైఫాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలను వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించి తెలంగాణ వాదులనే గెలిపించాలని భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట రాజేశ్వర్‌రావు అధ్యక్షతన కార్యవర్గం సమావేశమైంది. కా ంగ్రెస్, బిజెపిలు కల్లబొల్లి మాయ మాటలు చెప్పి ప్రజలను దోచుకుంటున్నాయని, ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు తగిన గుణపాఠం చెప్పాలని, తెలంగాణ వాదులను మాత్రమే గెలిపంచాలని కార్యవర్గం తీర్మానించింది. ఈ సందర్భంగా ఆయన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజినినాయుడు జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## రోడ్డు భద్రతా అంశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

**-డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ విష్ణుప్రియ**



రోడ్డు భద్రతా ర్యాలీ నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** రోడ్డు భద్రతా అంశాలపై ప్రతి ఒక్కరిపై అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ విష్ణుప్రియ అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ విద్యాసంస్థ, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టూ, త్రి విద్యార్థులు, నెహ్రు యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విష్ణుప్రియ, కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని ప్రారంభించి ప్రసంగించారు. విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి వేగం వద్దు ప్రాణం ముద్దు, హెల్మెట్ ధరించడం ప్రాణాలకు రక్షించుకోవడం అనే నినాదంతో కళాశాల ఆవరణ నుంచి బయలుదేరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బండ్ల శ్రీధర్, శ్రీమతి వరలక్ష్మి విద్యార్థులకు రోడ్ సేఫ్టీ పై అవగాహన కలిగించుటకు ఈ ర్యాలీ ఎంతో దోహదపడుతుందన్నారు. స్వప్న నూనె, వి. కుమార స్వామి, ప్రోగ్రాం ఆఫీసర్, సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.

## బిసి రిజర్వేషన్ల పై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**-చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ రమణ**

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు రిజర్వేషన్ లు 42 శాతం ఇవ్వడానికి చట్టబద్ధత కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం.వి.రమణ హర్షం వ్యక్తం చేశారు. కుల గణన సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుండి 28 వరకు మరో అవకాశం ఇచ్చినందున అందరూ వారి సమాచారం ఇవ్వాలని, మార్చిలో జరగబోయే అసెంబ్లీ సమావేశంలో 42 శాతం ఇవ్వాలని తీర్మానం పెడతామని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఢిల్లీ తీసుకు వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తామని చెప్పిన మాటలు నిలబెట్టుకోవాలని అన్నారు. బీసీలకు విద్యా ఉద్యోగాలలో కల్పించిన విధంగా స్థానిక సంస్థలలో కూడా ఏబిసిడి వర్గీకరణ చేయాలని, సర్వే అయిన తర్వాత కులాల వారీగా పూర్తి వివరాలు మరియు ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితి పై సమగ్ర సమాచారం రాష్ట్ర ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. యం.వి.రమణ, రాష్ట్ర కన్వీనర్,

## ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ర్యాలీ



విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని ప్రారంభిస్తున్న కళాశాల నిర్వాహకులు

**చిక్కడపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:** జాతీయ రోడ్డు భద్రతా మాసంలో భాగంగా గురువారం డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ లా కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టూ త్రీ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని కళాశాల డైరెక్టర్ డా విష్ణు ప్రియా, లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సృజన ప్రారంభించారు. జీబ్రా క్రాసింగ్ సిగ్నల్స్ పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో సెల్‌ఫోన్‌లను ఉపయోగించకూడదని, హెల్మెట్‌లను ధరించి వాహనాలను నడపాలని, సీటు బెల్టును విధిగా ధరించడంతో పాటు మత్తుపానీయాలను సేవించి వాహనాలను నడపరాదన్నారు. ఈ సందర్భంగా హెల్మెట్ల ప్రాముఖ్యతను వివరించారు. వేగం వద్దురా ప్రాణం ముద్దురా హెల్మెట్ ధరించడం ప్రాణాలకు రక్షించుకోవడం అనే నినాదం లో కళాశాల ప్రాంగణం మారుమోగిపోతుంది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కులగణన రీసర్వే నిష్పక్షపాతంగా నిర్వహించాలి

**-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**


సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

**ముషీరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే కులగణన రీసర్వే నిష్పక్షపాతంగా నిర్వహించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా సూచించారు. గురువారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే విఫలం కావటంతో, ప్రజల నుండి వచ్చిన వ్యతిరేకతకు తలొగ్గి కులగణన రీసర్వే చేపడతామని ప్రకటించటం, ఇంటింటికి తిరిగి సర్వే చేపట్టిన ఎమ్మినరేటర్లు సరిగా లేక పోవటం వల్ల తప్పులు దొర్లాయని పేర్కొనటంతో ప్రభుత్వం తన తప్పును పరోక్షంగా ఒప్పుకున్నట్లు అయిందని గుర్తు చేశారు. గత కులగణన సర్వేలో జరిగిన తప్పులు మళ్లీ జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సర్వేలో కుల సంఘాలకు, ప్రజా సంఘాలకు భాగస్వామ్యం కల్పిస్తే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని అన్నారు. రీసర్వే నిర్ణీత గడువు పెట్టి స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే రీసర్వే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ముస్లిం బీసీలు, క్రిస్టియన్ బీసీలు, హిందూ బీసీలు అంటూ విడదీసి కుల మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కులగణన సర్వే ఖచ్చితమైనదని కాలం చెల్లిన కమ్యూనిస్టులు ఆనాడు కితాబిచ్చారని, ఈరోజు కులగణనలో తప్పులు దొర్లాయని ఒప్పుకుని, ప్రభుత్వమే రీసర్వే చేపడుతోందని, దీనిపై కమ్యూనిస్టుల వైఖరి తెలియచేయాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రధన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

## విదేశీయుల పట్ల ట్రంప్ చర్యలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన

**సైఫాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** అమెరికాలోని విదేశీయుల పట్ల ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వ చర్యలు అవమానవీయం, వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఐపో ్స) తీవ్రంగా ఆగ్రహా వ్యక్త ం చేసింది. విదేశీయులు అమెరికాలో అక్రమంగా ఉంటూ పార్ట్‌టైం ఉద్యోగం చేస్తున్నారని, వారి చేతులు, కాళ్లకు సంకెళ్లు వేసి సైనిక విమానంలో అవమానకర పద్ధతిలో వారి దేశాలకు తిరిగి పంపించడాన్ని సంఘం తీవ్రంగా ఖండించింది. సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అమెరికా తీరును నిరసిస్తూ గురువారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌పీస్ అవార్డు గ్రహీత, కె.యాదవరెడ్డి, ఐప్సో జాతీయ అధ్యక్ష వర్గ సభ్యుడు, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్, ప్రధాన కార్యదర్శి జి.నాగేశ్వర్‌రావు, రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్ తదతరులు పాల్గొని మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి అంతర్జాతీయ



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న కె.యాదవ్‌రెడ్డి, దిడ్డి సుధాకర్ తదితరులు

సమాజంలో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ తన సామ్రాజ్యవాద పెత్తందారి విధానాలతోపాటు విదేశీయుల పట్ల అవమానకర పద్ధతుల్లో వ్యవహరిస్తున్న తీరును మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలోఉమామహేశ్, జె.కె.శ్రీనివాస్, పోలగాని రవికిరణ్, కిరణ్, హసన్, నరేంద్రప్రసాద్, రజాక్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే పేరుతో బిసిలను మరో సారి మోసగించొద్దు

**-పూర్తి స్థాయిలో ఇంటింటికి వెళ్లి నిర్వహించాలి : కొండా దేవయ్య పటేల్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:**
సర్వే పేరుతో మరో సారి బీసీలను మోసంగించాలని చూస్తే సహించమని, పూర్తి స్థాయిలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించాలని బీసీ సాధికారత సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అన్నారు. బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో గురువారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే బీసీల సంఖ్య తగ్గించిందని, ఆధార్, ఓటరు కార్డు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల సంఖ్య కలిపి మొత్తం 4.25 కోట్ల జనాభా ఉండగా, తాజాగా విడుదల చేసిన కులగణన జాబితాలో కేవలం 3.64 కోట్లు ఉన్నట్లు పేర్కొనడంతోనే ప్రభుత్వ ద్వంద వైఖరి స్పష్టమవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 80 శాతానికి పైగా బీసీలుంటే 46 శాతానికి తీసుకవచ్చారని, సుమారు 25 లక్షల మంది బీసీలను జనాభా లెక్కల నుంచి తొలగించారని ఆరోపించారు. మరో పది రోజుల్లో 3.1శాతం మిగిలిన కులగణన చేపడుతామని చెబుతున్నారని, అది సక్రమంగా నిర్వహిస్తారన్న నమ్మకం బీసీలకు లేదన్నారు. ఇప్పటికే విద్య, ఉద్యోగాల్లో తీవ్రంగా ఎంతో నష్టపోయామన్నారు. ఎస్సీ వర్గీకరణలో ఒక్క శాతం తగ్గితేనే మందకృష్ణ మాదిగ ఆందోళనకు తలొగ్గి ఇంటికి పిలిపించుకొని బుజ్జగించారని, 2కోట్లకు పైగా ఉన్న బీసీలు నష్టపోయామని ఆందోళన చేస్తుంటే పట్టించుకోవడం లేదన్నారు. తమిళనాడు మాదిరిగా బీసీల రిజర్వేషన్లు పెంచి 9వ షెడ్యూల్లోకి చేర్చి చట్టబద్ధత కల్పించాలన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మాణం చేయాలని, ఢిల్లీని బీసీల తరపున అఖిలపక్ష కమిటీని తీసుకెళ్లాలన్నారు. మరో సారి బీసీలకు అన్యాయం చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల తడాకా చూపిస్తామని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ హిందూ బీసీలు, ముస్లిం బీసీ లంటూ కులగణనలో పేర్కొనడం అవివేకమని, అది రాజ్యాంగంలో లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సాదామి భూమన్న యాదవ్, తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, తెలంగాణ విట్టల్, బీసీ సాధికారిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బి శంకర్, ఆరె కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చలపతి రావు, విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు పి.వాసు, బత్తుల సిద్దేశ్వర్, బేరి రాంచందర్ యాదవ్, మున్నూరు కాపు సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆర్వీ మహేందర్, నాయకులు పెరుక రమేశ్ పటేల్, జె. వెంకటేశ్వర్ రావు, వేల్పురి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.


ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న కొండా దేవయ్య పటేల్, గుజ్జసత్యం,మహేందర్ తదితరులు

## ఏసిపి శ్రీనివాస్‌ను కలిసిన నూతన ఎస్ఐ




**అత్తాపూర్ ఫిబ్రవరి13,ప్రభాతవార్త :** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నాగేశ్వరరావు గురువారం రాజేంద్రనగర్ ఏసిపి కార్యాలయంలో ఏసిపి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ.....బాధ్యతగా విధులు నిర్వహిస్తూ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులతో ఫ్రెండ్లిగా ఉండాలి అన్నారు. మంచి పని చేసి స్టేషన్ గుర్తింపు తీసుకురావాలని సూచించారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



**అత్తాపూర్ ఫిబ్రవరి13,ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, దుర్గానగర్‌లో స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని, ఉపాధ్యాయుల పాత్రను స్వయంగా నిర్వహిస్తూ విలక్షణమైన అనుభవాన్ని పొందారు. పిల్లలు అందరూ చక్కటి వేషధారణలో ఉపాధ్యాయులుగా మారి తమ విధులను నిర్వహించారు. ముఖ్యంగా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యన్. సుజాత మాట్లాడుతూ..నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ప్రధానమైనది. ఉత్తమ పౌరులను తయారు చేయడం ఉపాధ్యాయుల ప్రధాన లక్ష్యం. ఒక ఉపాధ్యాయుడు తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తే, రేపటి తరానికి స్ఫూర్తి కలుగుతుంది," అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డివిజన్‌ను ఎంతో అభివృద్ధి చేశా

**-భగవత్ గూడలో కార్పొరేటర్ పర్యటన**



**అత్తాపూర్ ఫిబ్రవరి13,ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్ పేర్కొన్నారు. గురువారం బుద్వేల్ భగవత్ గూడలో రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్ పర్యటించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను కార్పొరేటర్‌కి వివరించడంతో వాటి సమస్యకు పరిష్కారం చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...డివిజన్ అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రాజ్‌కుమార్ రాందాస్, సూర్యప్రకాష్ రెడ్డి, శ్రీనివాస, మధు, ప్రవీణ్, బాలరెడ్డి, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
విద్యుత్‌లైన్ల నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ 33/11 కేవీ ఉపకేంద్రం పరిధిలోని డానో 11కేవీ ఫీడర్‌లో ఘణాపూర్ పరిసరాల్లోని పరిశ్రమలకు ఉదయం 10 గంటల నుంచి 10:30 గంటల వరకు సాయంత్రం 4:30 నుంచి 5 గంటల వరకు కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

## ముగిసిన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో గత ఆరు రోజులుగా జరుగుతున్న శ్రీవేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం తో ముగిసాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా వేణుగోపాలస్వామికి చక్రతీర్థస్నానము, ఆరగింపు, తీర్థప్రసాదగోష్టి తదితర పూజా కార్యాక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు అంబారిపేట వంశస్థుల ఆధ్వర్యంలో స్వామి, కళ్యాణం, రథోత్సవాలను వైభవంగా జరిపారు. వేదపండితులు, ఆలయ ధర్మకర్తలు గీతాజ్ఞానయజ్ఞం, బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ ఆచార్యులతో ఉపన్యాసములు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిఘా నెత్రాలు ఏర్పాటు చేసుకోండి : ఎస్ఐ

**- గ్రామాల్లో అవగాహన కల్పించిన ఎస్ఐ**

**బషీరాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:** నేరాల నియంత్రణకు ప్రజలు తమ తమ గ్రామాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని బషీరాబాద్ ఎస్ఐ శంకర్ అన్నారు. మండల పరిధిలోని మైల్వార్,మంతట్టి గ్రామాల్లో గురువారం సందర్శించి ఆయా గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సిసి కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. ఇటీవల జరిగిన వరుస దొంగతనాల పై మాట్లాడుతూ అసంఘీక కార్యకలాపాలు,దొంగతనాల నియంత్రణ సిసి కెమెరాలతోనే సాధ్యమని వాటిని ఏర్పాటు చేసుకుంటే నిరంతరం నిఘా ఉంటుందని అట్టి ప్రదేశంలో ఏం జరిగినా సులువుగా తెలుసుకోవచ్చని అన్నారు. తమ గ్రామాల్లో కెమెరాల ఏర్పాటుకు నాయకులు,వ్యాపారవేత్తలు,ఉద్యోగులు తమ వంతుగా చేయూతనందించి కెమెరాల ఏర్పాటుకు చేసుకోవాలన్నారు.

## టేకుల్‌కోడ్‌లో తాగునీటి ఎద్దడి తీర్చాలంటూ

**-బిందెలతో రోడ్డెక్కిన మహిళలు-ఆందోళన**

**కొడంగల్,ఫిబ్రవరి 13ప్రభాతవార్త**
కొడంగల్ మండల పరిధిలోని టేకుల్‌కోడ్‌లో తాగునీటి ఎద్దడి నెలకొంది. తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు గురువారం గ్రామానికి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపై భైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతు గత 25 రోజులుగా గ్రామంలో తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో పట్టించుకునే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యపై పలుమార్లు సంభందిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. వేసవి కాలం రాకముందే గ్రామంలో తాగునీటి సమస్య ఇలా ఉంటే ఇక వేసవి కాలంలో ఏ మేర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందోనని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి తాగునీటి సమస్యతో ప్రతి నిత్యం ఇబ్బందులు తప్పడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మహిళల ఆందోళనతో స్పందించిన అధికారులు గ్రామంలో తాగునీటి ఇబ్బందులు నెలకొన్న కాలనీల్లో తాత్కాలితంగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా తాగునీటి సరఫరా చేశారు.

## కలలు కన్నాడు. సాకారం చేస్తున్నాడు

**-నూతన ఆవిష్కరణలతో కందుకూరి విశాల్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**
తాను ప్రయోజకుడిని అయితే సరిపోదు..నాలాంటి వారు అందరూ ప్రయోజకులు కావాలన్నది అతని ఆశయం. తల్లితండ్రులు అహర్నిశలు కష్టపడితే తప్ప పిల్లలను చదివించలేని పరిస్థితి.. కటుంబానికి భారం కాకుండా యువతను ప్రోత్సహించడం కోసం ఎంతో కృషి జరిపాడు. ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు అండగా నిలిచాడు. అతనే విశాల్. ఇంద్రారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో మెకానికల్ ఇంజనీరింగ్ చదువుకొని సాఫ్ట్‌వేర్ సంస్థను స్థాపించి తోటి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాడు.
అమెరికాలో రెండు చేతులా వచ్చే సంపాదనను వదులుకొని పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు వీ అడెప్ట్



ఎనర్జీ పేరుతో సాఫ్ట్‌వేర్ సంస్థను ఏర్పాటు చేశాడు. జనహితమైన పరిశోధనలపై దృష్టిపెట్టి కొత్తకొత్త ఆలోచనలకు ప్రాణం పోస్తున్నారు. కేవలం 20ఏళ్ల వయసులోనే సొంతంగా సాఫ్ట్‌వేర్ కంపెనీ స్థాపించి అందరిచే శభాష్ అనిపించుకున్నాడు. కొత్తకొత్త ఐడీయాలకు పదును పెడుతూ మేకిన్ ఇండియాకు నిజరూపం ఇస్తున్నారు. కందుకూరి విశాల్‌కు యంత్రాలపై ప్రయోగాలు చేయడం అంటే ఎంతో ఆసక్తి. సామాన్యుడి జీవితంలో ఎంతో ప్రభావితం చేసే యంత్రాలు, పర్యావరణం, సోలార్, ఇంధనం రంగాల్లో అత్భుతమైన ప్రయోగాలు చేశాడు. హైడ్రాలిక్ ఆయిల్‌తో నడిచే కారు, పికో హైడ్రోపవర్ జనరేటర్, వాటర్ లిఫ్టింగ్, డ్యూయల్ మోడ్‌కారు, అడ్వాన్స్‌డ్ ఎయిర్‌కూలర్, ఏరో వాటర్ పంపింగ్ విండ్ వీల్ లాంటి ఆసక్తికరమైన ప్రాజెక్టులు తయారు చేశారు. మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు వారి ఆలోచన శక్తికి పదునుపెట్టారు. పేద ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకశక్తిని, మేథాశక్తిని వెలికి తీసేందుకు సహకరిస్తున్నారు.

**విశాల్ అభిప్రాయం..**

నాకు వచ్చిన, చేసిన, చేస్తున్న ప్రయోగాలలో, అవిష్కరణలలో నురుద్యోగ యువతీ, యువకులను భాగస్వాములుగా చేసుకోవడం, వారికి కూడా ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నాను. ఇందుకోసమే వీ అడెప్ట్ ఎనర్జీ సంస్థను నెలకొల్పాను. నిరుపేదలకు తోచినంత సహాయం చేయాలని నిర్ణయించుకున్నాను, ఇంకా అనేక ప్రాజెక్టులు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాను..... కందుకూరి విశాల్

## నేటి నుంచి 3 రోజులు యోగా అభ్యాసంపై శిక్షణ

**సైఫాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**
సైదాబాద్‌లోని ఆనంద్ మార్గ పాఠశాలలో ఈనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు యోగా అభ్యాసం, వివిధ కార్యక్రమాలపై సదస్సు నిర్వహిస్తున్నామని ఆనంద్ మార్గ అశ్రమం ప్రముఖ ప్రచారక్ ఆచార్య సంపూర్ణానందస్వామి తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు యోగా అభ్యాసంపై శిక్షణ ఉంటుందని, 10 గంటల నుంచి 12 వరకు, సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు కోరిక, నిర్లప్తత, వ్యక్తీకరణ, ప్రతీక, నీతి సంరక్షణ, ప్రాథమిక విధులు, ప్రభాత సంగీతం, సామాజిక కార్యక్రమాలపై ప్రసంగాలు కొనసాగుతాయని గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఈ సమావేశంలో హనుమంత్ దివ్యొన్మేసానంద, విజయ్‌సింగ్, బిక్షపటేల్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలి

**నేడు అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన ప్రదర్శనలు**

**సైఫాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**
రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ రిజర్వేషన్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా దళితులు అంబేద్కర్ విగ్రహాల ఎదుట నిరసన ప్రదర్శనలు చేపట్టాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డా.వి.ఎల్.రాజు, గౌరవ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ జాబితాలోని 57 కులాలకు రిజర్వేషన్ అవకాశాలు లేకుండా కా ంగ్రెస్ ప్రభుత్వం మేజారిటి దళిత కులాలకు అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. వర్గీకరణలో మాలలను తక్కువగా చూపించి కేవలం 5 శాతం మాత్రమే కేటాయించి మాలలకు తీవ్రంగా అన్యాయం చేశారని, జరిగిన అన్యాయంపైన, కోల్పోయిన రిజర్వేషన్ హక్కలపైన పెద్ద ఎత్తున పోరాటం, తిరుగుబాటు చేసి సాధించుకోకపోతే జాతికి బానిసత్వం తప్పదని వారు హెచ్చరించారు. ఈ నెల 14వ తేదీ ఉదయం 11 గంటలకు ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళనా కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఇందులో మాల సంఘాలు, దళిత బహుజన పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు

## కర్మేల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డిపి మోజెస్‌కు ఘన సత్కారం


పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో డీపీ మోజెస్‌కు ఘన సత్కారం.

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**
ప్రజలంతా శాంతిసంతోషాలతో సుభిక్షంగా శోభిల్లాలనే ఉద్దేశంతో నాలుగు దశాబ్ధాలుగా తనవంతు సామాజిక, ఆధ్యాత్మిక సేవలను నిర్వహిస్తున్నట్లు కర్మేల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డీపీ మోజెస్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని శాంతినగర్‌లో గత నాలుగు దశాబ్ధాలుగా సామాజిక, అధ్యాత్మిక సేవలను చేస్తున్న డీపీ మోజెస్‌ను గండిపేట్, హిమాయత్‌నగర్ మహాసభలలో భాగంగా పాస్టర్ వేదనాయకం, మెయినాబాద్ మండలంలోని ఉన్న పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కర్మేల్ మినిస్ట్రీస్‌వ్యవస్థాపకులు డీపీ మోజెస్ మాట్లాడుతూ.. నిరుపేదల ప్రజలను ఆదుకోవడంతో పాటు ఆధ్యాత్మికంగా ప్రజలను భక్తిమార్గంలో నడిపించేందుకు క్రమంలో తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆయా పాస్టర్ల అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా సత్కరించటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డేవిడ్,పిలిప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** బాగ్ అంబర్‌పేట్ డివిజన్‌లోని అజిజాబాగ్ మజీద్ లైన్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ లాంఛనంగా ప్రారంభించారు. గురువారం ఉదయం స్థానిక కార్పోరేటర్ పద్మా వెంకటరెడ్డితో కలసి పనులను ప్రారంభించిన ఆయన పనులు వేగవంతం పూర్తి చేయాలని అధికారులను ఆదేసించారు. 22 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణంతో స్థానిక ప్రజల సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన


సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో సుమారు ఇరవై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గురువారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, మహేష్, బషీర్, ఖలీమ్, పుట్టం దేవి, రాజు, శ్రీను, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డాన్ విద్యా సంస్థలకు సిఐటిడి గ్లోబల్ ఎడ్యుకేషనల్ అవార్డు



రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న డాన్ విద్యా సంస్థల ఎండి వసీ ఉర్ రెహమాన్

**చార్మినార్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**
పాతబస్తీలో పేద పిల్లలకు విద్యను అందిస్తున్న డాన్ విద్యా సంస్థలకు కౌన్సిల్ ఫర్ ఇండస్ట్రియల్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ (సిఐటిడి) ఇండియా సంస్థ ఉత్తమ అవార్డును ప్రధానం చేసింది. నగరంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా డాన్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వసీ ఉర్ రెహమాన్ సిఐటిడి గ్లోబల్ ఎడ్యుకేషనల్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ (2025) అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా డాన్ విద్యా సంస్థల ఎండి వసీ ఉర్ రెహమాన్ మాట్లాడుతూ అనాథ సంస్థలతో కలిసి ఉచితంగా అనాథ పిల్లలకు డాన్ విద్యా సంస్థలు విద్యను అందిస్తున్నదని తెలిపారు.

## అనారోగ్యంతో టిపిసిసి కార్యదర్శి రుషికేశ్వర్ మృతి


నివాళులు అర్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్, మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి,

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** టిపిసిసి కార్యదర్శి గజ్జెల రుషికేశ్వర్(75) తీవ్ర అనారోగ్యంతో గురువారం రామ్ నగర్‌లోని అబ్బసాయి మన్షన్ అపార్ట్‌మెంట్‌లోని నివాసంలో మృతి చెందారు. ఆయనకు భార్య శారద, కుమారులు రుషికేశ్వరరావు, అనీల్‌కుమార్ ఉన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో గత నాలుగు దశాబ్దాలుగా పనిచేస్తూ పార్టీలో పలు పదవులు నిర్వహించారు. ఆయన మృతి చెందిన సమాచారం అందుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్, మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, టిపిసిసి కార్యదర్శి జిఎన్.కేశవ్, మాజీ కార్పొరేటర్‌లు ఆర్.కల్పనాయాదవ్, కాంగ్రెస్ నాయకులు గజ్జెల సూర్యనారాయణ, దళిత సంఘాల నాయకులు గజ్జెల దయానంద్, నాగయ్య, రాగటి సత్యంతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. ఆయన అంత్యక్రియలు శుక్రవారం పన్నెండు గంటలకు బన్సీలాల్‌పేట శ్మశానవాటికలో జరుగుతాయని కుటుంబసభ్యులు పాల్గొన్నారు



నూతన కార్యవర్గం

## సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ అధ్యక్షుడిగా ముని

**కోహెడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగళ్లపల్లి గ్రామ సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ అధ్యక్షుడిగా అర్షనపల్లి మునిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా పాము సత్తయ్య, కమిటీ ఉపాధ్యక్షులుగా యాటెల్లి రాజమౌళి, వేముల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా పిల్లి అంజయ్యగౌడ్, కోశాధికారిగా పాము బాలయ్య, సలహాదారులుగా బండిపల్లి నారాయణగౌడ్, రాజశేఖర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే పూజారులుగా చెప్యాల సత్తయ్య, చిట్టి కనకయ్య, మోటం అంజయ్య, మాంత్రికుడిగా పరివేద కొమురయ్య, దుబ్బుల శ్రీనివాస్, ప్రచారకర్తలుగా మమటం పంతులు కనకయ్య, చెప్యాల చంద్రయ్య, అర్సనపల్లి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా పిల్లి కనకయ్య, నాగవెల్లి వెంకటేష్, శ్రీరామ్ యాటల శంకర్, చిగిరి కొమురయ్య, పులి నారాయణ, వెల్డి బాలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ముని మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందులకు గ్రామస్తులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జాతర నిర్వహణ విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ తోటలతో అధిక లాభాలు

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేయడంతో అధిక లాభాలు ఉన్నాయని...ప్రతి రైతు ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేయడానికి ముందుకు రావాలని సిద్దిపేట వ్యవసాయశాఖ ఎడిఎ పద్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని మెట్టుపల్లి, చిన్నకోడూరు గ్రామాలలో ఆయిల్‌ఫామ్, పొద్దుతిరుగుడు, వరి పంట పొలాలను పరిశీలించి పంటల రక్షణ కోసం రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్, పొద్దుతిరుగుడు పంటల సాగుతో రైతులకు అధిక దిగుబడి వచ్చి మంచి లాభాలు అందిస్తాయన్నారు. గ్రామంలో డిజిటల్ క్రాప్ట్ సర్వే చేయడం జరుగుతుందని ప్రతి రైతు పంట సర్వే చేయించుకోవాలన్నారు. ప్రస్తుతం అయిల్‌ఫాం టన్నుకు రూ.20 వేల ధర పలుకుతుందన్నారు. వరి యాజమాన్య సాగు పద్దతులు పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. కార్యక్రమంలో ఏవో జయంత్‌కుమార్, చిన్నకోడూరు ఎఫ్‌పిఓ చైర్మన్ ఏలేటి వెంకట్‌రెడ్డి, ఎఈవో శివకుమార్, తిరుపతిరెడ్డి, రైతులు కనుకరెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్న విద్యార్థులు

**మర్కుక్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. విద్యార్థుల జీవితాలలో ఎంతో ఆసక్తికరమైన రోజుగా స్వయం పాలన దినోత్సవం జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్‌గా వెంకటేష్, అడిషనల్ కలెక్టర్‌గా హర్షణ్, డీఈఓగా దివ్య, ఎంఈఓగా నవ్య, ప్రధానోపాధ్యాయులుగా సౌమ్యతోపాటు 40 మంది విద్యార్థులు ఉపాధ్యాయులై విద్యాబోధన చేశారు. అనంతరం మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం,ఉపాధ్యాయులు భూజాత, వందన, రమేష్, శ్రీనివాస్‌రావు, నాగేశ్వర్‌రావు, పద్మారెడ్డి, రమణారావు, గణేష్, కృష్ణ,బుచ్చయ్య, స్వామి, సిద్దయ్య, మాధవి, కవిత, గౌసియా, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

### -టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్



ఎటివో, ఎస్‌టివోలకు డైరీ అందజేస్తున్న టిపిటిఎఫ్ నేతలు

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):** పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్, రాష్ట్ర కౌన్సిలర్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులపై ఎటివో గజ్వేల్ కార్యాలయాన్ని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్ల నాగరాజు, గోక విద్యాసాగర్‌తో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న మెడికల్, జిపిఎఫ్‌లోన్స్, పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్, సరెండర్,ఇతర బకాయిలు వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లక్షరూపాయలపైబడిన బిల్లులు విడుదల చేయకపోవడంవల్ల ఉపాధ్యా యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ఆయాబిల్లులు చెల్లించా లని డిమాండ్‌చేశారు.అనంతరం సంఘం డైరీని ఎటివో,ఎస్టీవోలకు అందజేశారు.

## స్థానిక ఎన్నికల నిర్వహణకు గ్రామస్థులు సహకరించాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ రాజు

**కొమురవెల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** రాబోవు స్థానిక సంస్థలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి గ్రామంలోని ప్రతి ఒక్కరూ సహకరిచాలని ఎస్ఐ రాజు కోరారు. మండల పరిధిలోని రసులాబాద్‌ను గురువారం ఎస్ఐ రాజు సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయని వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగొద్దన్నారు. ప్రజల రక్షణకు సిసి కెమెరాలు ఎంతో మేలు చేస్తాయని గ్రామంలో విధిగా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. గ్రామాల్లో యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మాలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గ్రామాలలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వెంటనే డయల్ 100కు కాల్ చేయాలన్నారు. ప్రజల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఒకు అందుబాటులో ఉంటాం

**కొండపాక, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండలానికి మొదటి ఎంపిడిఒగా పదవి బాధ్యతలు చేపట్టిన రాంప్రసాద్‌ను కుకునూర్‌పల్లి మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ శాలువాతో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు అధ్యక్షుడు భోగి సాయి కుమార్ మాట్లాడుతూ ఎంపిడిఒకు ఎప్పుడు అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. అయన వెంట నవీన్, రవి, సురేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

### యుబిఐ చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కరరావు




మహిళలకు రుణ పత్రాలను అందజేస్తున్న యూబిఐ చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కరరావు

**సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** వివిధ అంశాలపై శిక్షణ పొంది స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలనుకున్న మహిళలకు చేయూతగా ఒక్కొకరికి రూ.50 వేల నుంచి లక్ష వరకు రుణం మంజూరు చేయడం జరిగిందని యుబిఐ జనరల్ మేనేజర్ భాస్కరరావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంకు గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థలో వివిధ రకాల శిక్షణలు పొందిన 12 మంది మహిళలకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం రుణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో శిక్షణ పొంది అర్హత కలిగిన వారందరికీ స్వయం వ్యాపారాన్ని నిర్వహించాలని తపన ఉన్న వారికి వివిధ ప్రభుత్వ బ్యాంక్ పథకాలద్వారా రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. యూనియన్ బ్యాంక్ సిద్దిపేట రీజినల్ మేనేజర్ ఎ.వికాస్ మాట్లాడుతూ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే తిరిగి మళ్లి రుణాలు అందించడం జరుగుతుందన్నారు. బ్యాంకు రుణాలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో మేలు చేస్తాయని రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ రాఘవ, ఆర్సిటి సంస్థ డైరెక్టర్ రాజలింగం, చీఫ్ మేనేజర్ పర్సీస్, సంజయ్, చైతన్య, ఆర్సిటి సిబ్బంది నజీమ్, నాగరాజు, ప్రశాంత్ స్వప్న పాల్గొన్నారు.



సీనియర్ నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

## సమానత్వ సమాజం కోసం సమరం చేద్దాం

### మాదిగ జాగృతి సంఘం రాష్ట్ర నాయకులు

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** సమానత్వ సమాజం కోసం సమరం చేసిన సమతా మూర్తి సద్గురు సంత్ గురు రవిదాస్ మహారాజ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, కాన్షిరాంల ఆలోచన ప్రకారం రాజ్యాధికారం అనే వాటాతో పోల్చుకుంటే వర్గీకరణ అంశం చిన్నదైనప్పటికీ దేశంలో ఉమ్మడి ఎపి, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ఆగ్రకుల రాజకీయ పార్టీలు మాదిగ జాతిని సామాజిక, ఆర్థిక, రాజకీయ పురోగతిని సాధించకుండా కావాలని అణిచివేస్తూ వచ్చాయని మాదిగ జాగృతి సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ మంద బాబు, వేముల మల్లికార్జున్, బోయ రాజన్, కర్రోళ్ల రవిబాబులు అన్నారు. సమానత్వ సమాజం కోసం సమరం చేద్దామని మాదిగ జాగృతి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సమతామూర్తి సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 648వ జన్మదినం సందర్భంగా మాదిగల ఆత్మీయ సన్మాన సమేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షెడ్యూలు కులాల వర్గీకరణ, సామాజిక న్యాయం కోసం సుదీర్ఘంగా గత 30 యేండ్లుగా ప్రజాస్వామిక ఉద్యమంలో ప్రాతినిద్యం వహించిన సీనియర్ నాయకులను మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ద్వారా షెడ్యూల్ కులాల వర్గీకరణ చట్టబద్ధం చేయక తప్పని పరిస్థితుల్లో చేయడం జరిగిందన్నారు. మాదిగలు ఓటు యంత్రాలుగా కాకుండా రాజ్య సింహాసనం మీద ఉండాలని దీని కోసం నేటి నుంచి మహనీయుల ఆలోచన మార్గంలో మాదిగలు పని చేస్తూనే వర్గీకరణ ఫలితాలను నేటీ యువతరం అందిపుచ్చుకునే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాదిగ జాగృతి సంఘం నాయకులు లింగంపల్లి భాస్కర్, ఎమ్మార్పిఎస్ నాయకులు గుర్రాల శ్రీనివాస్, పెద్దమాతరి బాబు, ఎనగందుల యాదయ్య, బొందనీ రాజమల్లు, యాదగిరి, కనకయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### బేటీ బచావో...బేటీ పడావో వేడుకల్లో...

## బాల్య వివాహాలు, బాలకార్మికులపై అవగాహన సదస్సు

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** బేటీ బచావో... బేటీ పడావో కార్యక్రమం 10 సంవత్సరాలు పూర్తయిన వేడుకల్లో భాగంగా గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ మెదక్ వారి ఆధ్వర్యంలో రామాయంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ శక్తి మహిళా సాధికారత కేంద్రం వారు జెండర్ స్పెషలిస్ట్ నాగమణి మాట్లాడుతూ బేటీ బచావో, బేటీ పడావో 10 సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. చైల్డ్ ఎడ్యుకేషన్ గురించి, జెండర్ ఈక్వాలిటీ గురించి విద్యార్థులకు వివరించారు. ఆడపిల్లలు రుతుక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. జెండర్ స్పెషలిస్ట్ కవిత మాట్లాడుతూ డిజేబుల్, సఖి సర్వీస్ గురించి వివరించారు. ఫైనాన్సియల్ లీడర్స్ రమేష్ సైబర్ క్రైమ్ గురించి వివరించారు. ఐసిపిఎస్ మధుకర్ మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్, చైల్డ్ ట్రాఫిరింగ్, చైల్డ్ లేబర్ గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. అలాగే సైబర్ క్రైమ్, సమృద్ధి యోజన మొబైల్ ఫోన్ ద్వారా జరిగే అనర్థాల గురించి వివరించారు. అంతేకాకుండా వాటి నంబర్లను 1098, 100, 181, 1930, 112, 14567 విద్యార్థులకు తెలిపారు. పోక్స్ యాక్ట్ గురించి, భరోసా సేవలు, వచ్చేప్రమాదాల గురించి భరోసా టీం లీడర్ సౌందర్య వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా సాధికారిత కేంద్రం, చైల్డ్ హెల్ప్ లైన్, భరోసా టీమ్ సభ్యులతో పాటు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుసేన్, కాలేజీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఐసిపిఎస్ మధుకర్



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమరయ్య

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తపస్ బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య అన్నారు. గురువారం రామాయంపేట పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు గతంలో ప్రతిపక్షంగా ఉన్నప్పుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చాయ్ తాగే టైంలో సమస్య పరిష్కరిస్తామని చెప్పనప్పటికీ, ఇప్పటికి పరిష్కరించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఉద్యోగులు నెల రోజులు ధర్నా చేసినా, ఎటువంటి హామీ ఇవ్వకపోవడం, వారు ధర్నా చేసిన నెల రోజుల జీతం ఇప్పటికీ రాకపోవడం దారుణమని వారు అన్నారు. అదే విధంగా కేజీబీవీ, మోడల్ స్కూల్, రెసిడెన్సియల్ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ మాడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద జీతాలు ఇవ్వాలని, 2003 ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం పాత పెన్షన్‌లోకి తీసుకొచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాకపోవడం దారుణమని, వెంటనే 2003 కంటే ముందు ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయు లందరికీ పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డు ఎల్లం, చల్లా లక్ష్మణ్, రామాయంపేట మండల ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, తపస్ జిల్లా బాధ్యులు ప్రవీణ్, సాంగని యాదగిరి, మన్నె గోపాల్, సతీష్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** విద్యుత్‌లైన్ల నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ 33/11 కేవీ ఉపకేంద్రం పరిధిలోని డానో 11కేవీ ఫీడర్‌లో ఘణాపూర్ పరిసరాల్లోని పరిశ్రమలకు ఉదయం 10 గంటల నుంచి 10:30 గంటల వరకు సాయంత్రం 4:30 నుంచి 5 గంటల వరకు కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

## ముగిసిన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో ఆరు రోజులుగా జరుగుతున్న శ్రీవేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగిసాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా వేణుగోపాలస్వామికి చక్రతీర్థస్నానము, ఆరగింపు, తీర్థప్రసాదగోష్టి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు అంబారిపేట వంశస్థుల ఆధ్వర్యంలో స్వామి, కళ్యాణం, రథోత్సవాలను వైభవంగా జరిపారు. వేదపండితులు, ఆలయ ధర్మకర్తలు గీతాజ్ఞానయజ్ఞం, బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ ఆచార్యులతో ఉపన్యాసములు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిఘా నేత్రాలు ఏర్పాటు చేసుకోండి : ఎస్ఐ

**బషీరాబాద్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** నేరాల నియంత్రణకు ప్రజలు తమ తమ గ్రామాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని బషీరాబాద్ ఎస్ఐ శంకర్ అన్నారు. మండల పరిధిలోని మైల్వార్,మంతట్టి గ్రామాల్లో గురువారం సందర్శించి ఆయా గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సిసి కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. ఇటీవల జరిగిన వరుస దొంగతనాల పై మాట్లాడుతూ అసంఘీక కార్యకలాపాలు,దొంగతనాల నియంత్రణ సిసి కెమెరాలతోనే సాధ్యమని వాటిని ఏర్పాటు చేసుకుంటే నిరంతరం నిఘా ఉంటుందని అట్టి ప్రదేశంలో ఏం జరిగినా సులువుగా తెలుసుకోవచ్చని అన్నారు.తమ గ్రామాల్లో కెమెరాల ఏర్పాటుకు నాయకులు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు చేయూతనందించి కెమెరాల ఏర్పాటుకు చేసుకోవాలన్నారు.

## నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

**ఆమనగల్లు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని బస్టాండ్ స్కూల్ సమీపంలోని శ్రీ సత్య హాస్పటల్‌లో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ బికుమాండ్ల శ్రీనివాస్‌గుప్త తెలిపారు. నగరానికి చెందిన మెడిసిటీ హాస్పిటల్‌తో కలిసి సంయుక్తంగా మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించే వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్‌తోపాటు స్త్రీ వైద్య నిపుణులు హాజరుకానున్నారని ఆయన శ్రీనివాస్‌గుప్త తెలిపారు.

# విజ్ఞానాన్ని పెంచుకోవడం ఐచ్చికం కాదు, అవసరం

### జాతీయ కార్యశాల ప్రారంభోత్సవంలో హెచ్‌సియు ప్రొఫెసర్ సిబా ఉద్గాట



మాట్లాడుతున్న ప్రొఫెసర్ సిబా ఉద్గాట

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** జ్ఞానం నిరంతరం అభివృద్ధి చెందుతోందని, ఈ పరిణామ వేగం సంవత్సరాల నుంచి కేవలం రోజులకు చేరుకుందని, అందువల్ల మనని మనం నవీకరించుకోవడం ఇకపై ఐచ్చికం కాదు, అవసరం అని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సిబా ఉద్గాట స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్,హైదరాబాదులోని గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పెద్ద భాషానమూనాలు, ఉత్పాదక కృత్రిమ మేధస్సు అనే అంశంపై నిర్వహిస్తున్న రెండురోజుల కార్యశాల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించిన డాక్టర్ ఉద్గాట మాట్లాడుతూ,కృత్రిమ మేధస్సు, సాంకేతికతలో వేగవంతమైన పురోగతి గురించి తెలుసుకోవాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. మౌలిక అంశాలపై పట్టు సాధించడం తప్పనిసరి అయినప్పటికీ, పురోగతికి నిరంతర అభ్యాసం, విచారించే తత్తం అవసరమన్నారు. ఆవిష్కరణలకు కీలకం ప్రశ్నించడంలో ఉంది. ఏదైనా ఎందుకు పనిచేస్తుందో, ప్రత్యామ్నాయాలు ఎందుకు ఉన్నాయో అర్థం చేసుకోవడం అవశ్యమని డాక్టర్ ఉద్గాట వ్యాఖ్యానించారు. ప్రారంభోత్సవంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ మోనెంద్ర శంకర్ దేశర్కర్ మాట్లాడుతూ, గీతం ఇటువంటి ప్రభావవంతమైన వర్క్ షాపులను నిరంతరం నిర్వహిస్తున్నందుకు ప్రశంసించారు. ఇందులో పాల్గొంటున్న వారు కృత్రిమ మేధస్సు పై జరిగే పరిశోధన, ప్రయోగాలలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు.ఇది సంక్లిష్టమైన, అభివృద్ధి చెందుతున్న రంగం. కృత్రిమ మేధస్సు మానవ ఆలోచన ప్రక్రియలను ఎలా అనుకరిస్తుందో అన్వేషించడం ద్వారా, గణనీయమైన మెరుగుదల, పురోగతిని సాధించగలం. ఈ భావనలను నిజంగా అర్థం చేసుకోవడానికి ఆచరణాత్మక అనుభవం కీలకం అని ఆయన పేర్కొన్నారు.కార్యశాల నిర్వాహకులు డాక్టర్ మోతాహర్ రెజా, ప్రొఫెసర్ బీ.ఎం. నాయుడు, గౌరవనీయ అతిథులను సాదరంగా స్వాగతించగా, సమన్వకర్తలు డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, డాక్టర్ కె.కృష్ణ వందన సమర్పణ చేశారు. ఈ కార్యశాల నిపుణుల నేతృత్వంలో చర్చలు, ఆచరణాత్మక సెషన్ లు, సహకార అభ్యాసాలతో శుక్రవారం వరకు కొనసాగనుంది.

## దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

**కొండపాక, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికులుగా దళితులు మాత్రమే పనిచేయడంవల్ల వారిని అధికారులు చిన్నచూపు చూస్తు వైద్యం అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బర్మ కొమురయ్య, తునికి మహేష్ మండిపడ్డారు. బిజెపి కార్యకర్తల దాడికి గురైన కొండపాక గ్రామ పంచాయతీ వర్కర్ నర్సింలును వారు గురువారం కొండపాకలో పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సింలు పై దాడి జరిగి మూడు రోజులు గడిచిపోతున్న దాడిపట్ల మండలస్థాయి అధికారులు స్పందించపోవడం బాధకరమన్నారు. నర్సింలు దళిత కులానికి చెందిన వ్యక్తి అయినందునే అధికారులు స్పందించడం లేదని వారు అరోపించారు. అధికారుల అదేశాలతోనే పంచాయతీ కార్యాలయం ముందున్న ప్లేక్సీలను తొలగిస్తున్న క్రమంలో దాడి జరిగిందని తెలిపారు. ఇప్పటికైన అధికారులు స్పందించి అతనికి వైద్య పరీక్షలు నిర్వహించి, చికిత్స అందించాలని వారు డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించేలా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వారి పై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిసై జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అధికారులను వారు హెచ్చరిరంచారు. కార్యక్రమంలో జలిగామ ప్రభాకర్, నర్సింలు, సుధాకర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థులను గెలిపించాలి : తోకల లక్ష్మీనరసింహారెడ్డి

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):** బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి నాయకులు తోకల లక్ష్మీనరసింహారెడ్డి కోరారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని నిలపకపోవడం బిఆర్ఎస్ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఈ రెండు పార్టీలు ఏకమైనా బిజెపి అభ్యర్థులు భారీ విజయాన్ని సొంతం చేసుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు బిజెపి పార్టీ వైపే ఉన్నారని, రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుందన్నారు.

## సరోజినినాయుడుకు ఘన నివాళులు



సరోజినీనాయుడు చిత్రపటానికి పూలమాలవేఇ నివాళులర్పిస్తున్న దృశ్యం

**మర్కుక్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):** విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో కెల్లా ఆంగ్ల భాషపై నైపుణ్యాన్ని పెంచుకోవాలని ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం సూచించారు. గురువారం సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా ఆంగ్ల భాష ఉపాధ్యాయులు ఆర్.శ్రీనివాసరావు, రమణారావు ఆధ్వర్యంలో సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరోజినీ నాయుడు జయంతిని ఆంగ్ల భాష దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఆమె ఆంగ్ల భాషకు చేసిన సేవలను కొనియాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు అందరూ సరోజినీనాయుడును ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఆంగ్ల భాషపై పట్టు సాధించి విదేశాలలో ఉన్నత విద్యను చదువుకొని మంచి గుర్తింపు తెచ్చుకోవాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఆంగ్ల భాష ఆవశ్యకతను వివరించారు. అంతకు ముందు విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ కరపత్రం విడుదల



పట్టభద్రుల ఎమ్మెల్సీ కరపత్రాన్ని విడుదల చేసిన బిజెపి నేతలు

**నర్సాపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** పట్టణంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలిచిన అంజిరెడ్డి ఎన్నికల కరపత్రాన్ని గురువారం నర్సాపూర్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలిచిన అంజిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పార్టీ నాయకులను కోరారు. ఇందుకోసం బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఆయన గెలుపు కోసం కృషి చేయాలని వాల్దాస్ మల్లేష్ గౌడ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కన్వీనర్ పెద్ద రమేష్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, నాయకులు బాలరాజ్ ,గుండం శంకర్, రాజు, సంతోష్, మహేందర్ గౌడ్, గోపి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి మహోత్సవాన్ని విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో మహిపాల్‌రెడ్డి

**నర్సాపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** సేవాలాల్ జయంతి మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆర్డీవో మహిపాల్‌రెడ్డి అన్నారు.గురువారం సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం, బంజారా నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 15 న ఉదయం నిర్వహించే బంజారాల ఆరాధ్యదైవమైన సేవాలాల్ జయంతి కార్యక్రమానికి అందరూ హాజరుకావాలన్నారు. నర్సాపూర్ తాలూకా పరిధిలో బంజారా నాయకులు ప్రజలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో బంజారా ఉద్యోగులు సామ్యానాయక్, రామ్‌చందర్, రమేష్, చక్రుసింగ్, గణేష్, రవి, మాజీ మండల అధ్యక్షులు సురేష్‌నాయక్, రవికుమార్ బంజారా బేరి అధ్యక్షులు ధన్సింగ్ పాల్గొన్నారు

## లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్

**నర్సాపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో రెండు రోజులుగా శ్రీ గండబేరుండ లక్ష్మీనర్సింహస్వామి జాతర ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈమేరకు గురువారం ఈ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న నర్సాపూర్ మాజీ మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ని దర్శించుకున్న ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లింగాపూర్ ఆలయ కమిటీ సభ్యులు అశోక్‌గౌడ్‌ను శాలూవాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పలపు అశోక్ నాయకులు వెంకట్, నాగభూషణం, ఫైజాన్, సైఫ్ అలీ, పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకున్న మాజీ మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తదితరులు



ఎర్దనూరులో రికార్డులను పరిశీలిస్తున్న కమిషనర్ ఫజియుల్లా

## నర్సరీలోని మొక్కలకు నీరు పోయాలి : కమిషనర్

**కంది, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** మండలపరిధిలోని ఎర్దనూరు చేర్యాల, కాశీపూర్,కలివేముల గ్రామాల్లో నిర్వహిస్తున్న పనులను కమిషనర్(ఆర్డి) బి.ఫజియుల్లా, ప్లాంటేషన్ సిఆర్డి ఎస్పిఎం నరసింహారావు, డిఆర్డిఓ అడిషన్ పిడి బాలరాజులు గురువారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని నర్సరీలను, కమ్యూనిటీ ప్లాంటేషన్ను, హార్టికల్చర్ ప్లాంటేషన్లను పరిశీలించి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ, ఉపాధి హామి ఏపిఓ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఫజియుల్లా మాట్లాడుతూ గ్రామాల్లోని నర్సరీలలో వాటరింగ్ తప్పనిసరిగా పెట్టాలన్నారు. ఎండలు మండుతున్నందున నర్సరీలకు షేర్ నెట్లు ఏర్పాటు చేయాలని, వన మహోత్సవ కార్యక్రమంలో పెట్టిన మొక్కలను నీరు పోయాలని బాధ్యులకు సూచించారు.

## అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

**-సిపిఎం నారాయణఖేడ్ కార్యదర్శి నల్లవల్లి రమేష్**

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ప్రభుత్వ అనుమతులు లేకుండా వెలుస్తున్న వెంచర్లు, నాలుగైదు అంతస్థుల్లో భవనాల నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సిపిఎం నారాయణఖేడ్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంభంధిత అధికారులకు సూచించారు. అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకుని ఎల్ఆర్ఎస్ కట్టిస్తే మున్సిపాలిటీకి ఆదాయం సమకూరుతుందని, ఫలితంగా పట్టణంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగే అవకాశాలు ఉంటాయన్నారు. మున్సిపాలిటీలో రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. అనుమతులు లేకుండా భవనాలు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను కూల్చేయాలని అధికారులకు రమేష్ సూచించారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతు పలకండి

**-మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి**



న్యూఎంఐజికాలనీలో బిజెపి అభ్యర్థికి ప్రచారం చేస్తున్న శిల్పారెడ్డి

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేస్తున్న డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటుతో శాసనమండలి తలుపులు తట్టేలా చూడాలని పట్టభద్రులను బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి వినతి చేశారు. గురువారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని న్యూ ఎంఐజి, విద్యుత్ నగర్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షులు రాంబాబుగౌడ్, పటాన్చెరు నియోజకవర్గ ప్రబారి, ప్రతాప్రెడ్డి, మున్సిపల్ మాజీ అధ్యక్షులు రాజు, నాయకులు నర్సింహారెడ్డి, ప్రవీణ్కుమార్, అనిల్కుమార్, ప్రసన్నలక్ష్మి, భూత్ అధ్యక్షులు జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బకాయి స్కాలర్షిప్లను విడుదల చేయాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా మహిళా కన్వీనర్ వాణి**

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ రీయంబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న వసతి గృహాలను సొంత భవనాల్లోకి మార్చాలని ఎస్ఎఫ్ఐ గర్ల్స్ జిల్లా కన్వీనర్ వాణి డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డిఓకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ నారాయణఖేడ్ డివిజన్ పరిధిలో బీసీ ప్రైమరీ సంక్షేమ వసతి గృహం, బిసి మైనార్టీ గురుకులాలు అద్దెభవనాల్లో కొనసాగడంతో విద్యార్థులకు సరైన వసతులు అందడం లేదని, అందుకు వచ్చే విద్యాసంవత్సరం నుంచి సొంత భవనాల్లోకి మార్చాలన్నారు. 4 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేసి విద్యార్థుల చదువులు మధ్యలో ఆగిపోకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో గర్ల్స్ కమిటి సభ్యులు లక్ష్మి, సువర్ణ, మమత, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల విద్యాధికారికి వీడ్కోలు



ఎంఇవోకు వీడ్కలు పలుకుతున్న దృశ్యం

**సిర్గాపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** బదిలీపై పుల్కల్ మండలానికి వెళుతున్న మండల విద్యాధికారి నాగారం నివాస్ను గురువారం ఉపాధ్యాయలు ఘనంగా వీడ్కోలు పలికారు. నాగారం శ్రీనివాస్ మండలంలో విద్యాభివృద్ధి చేసిన కృషిని, ఉపాధ్యాయులు అందించిన సహకారాన్ని ఉపాధ్యా సంఘాల బాధ్యులు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఈఓ శంకర్, పిఆర్టియు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్, శ్రీకాంత్రెడ్డి టిపిటిఎఫ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి యంఎ రహీమ్, తావుర్యా నాయక్, యుటిఎఫ్టిఎస్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, అల్లాడి శివకుమార్ రాథోడ్, సిర్గాపూర్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, మంజుల దేవి దేశ్పాండే, వెంకటేశం చౌకి, రాజశేఖర్, ఎల్బి నాయక్, సంగ్రాము, కిషన్ నాయక్, నర్సింలు, బోయిని సుందరయ్య, ధుమా నాయక్ మెతరి విజయ్, రవీందర్, మాదప్ప, సునీత, స్వప్న, సిఆర్పిలు శివకుమార్, క్రాంతి, ప్రకాశ్, శోభలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న టీచర్ల ప్రదర్శన

**సిర్గాపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మండలానికి చెందిన అంగన్ వాడీ టీచర్లు జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో నిర్వహించిన టీచర్స్ మేళాలో నిర్వహించిన ఆకట్టుకుంది. ఆటపాటల రూపంలో టీచర్లు ప్రాథమిక విద్యను ప్రదర్శించారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు విద్యను అభ్యసించేందుకు కృషిచేస్తున్నామని టీచర్లు వివరించారు.

## ఉద్దేశపూర్వకంగానే డిడిఎస్పై ఆరోపణలు

**జహీరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** డిడిఎస్ సంస్థలపై ఉద్దేశపూర్వకంగానే డిడిఎస్ సంస్థలో పనిచేసి బయటకు వెళ్లిన వ్యక్తులు వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని డిడిఎస్ సంస్థ యాజమాన్యం తెలిపింది. డిడిఎస్కు వ్యతిరేకంగా గురువారం డిడిఎస్లో పని చేసిన కొందరు మహిళలు సమావేశం అయి తమ సంస్థను బదనామ్ చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంస్థలో పని చేసిన వ్యక్తులు బయటి వారిని సమావేశానికి ఆహ్వానించి సంస్థపై తప్పుడు ఆరోపణలు చేయడం, కార్యాలయంపై దాడులకు యత్నించడం తగదని హెచ్చరించారు. సంస్థలో పనిచేసి బయటకు వెళ్లిన మహిళా సంఘం సభ్యులకు రావాల్సిన డబ్బులు చెల్లించేందుకు సిద్దంగా ఉన్నామని పేర్కొన్నారు.

# డిడిఎస్ బాధితులకు న్యాయం జరిగేవరకు పోరాటం

పౌర హక్కుల సంఘం మాజీ అధ్యక్షురాలు, న్యాయవాది వసంత కన్నాభిరాన్



మాట్లాడుతున్న వసంత కన్నబిరాన్

**జహీరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** పస్తాపూర్లోని డిడిఎస్లో గతంలో పనిచేసి డబ్బులు జమ చేసి బాల్వాడి పేరుతో మహిళా సంఘాలు భూములు కొనుగోలు చేసిన మహిళలకు తీరని అన్యాయం చేసిన వారి నుంచి మహిళలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని పౌర హక్కుల సంఘం మాజీ అధ్యక్షురాలు, హైకోర్టు న్యాయవాది వసంత కన్నాభిరామన్ అన్నారు. పస్తాపూర్లోని డిడిఎస్ బాధిత మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన సభకు వసంత కన్నాభిరామన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 35 సంవత్సరాల క్రితం తాము, గోపాల్ తదితరులతో కలిసి డిడిఎస్ సంస్థను ఏర్పాటు చేసి మహిళా సంఘాలను ఏర్పాటు చేసుకుని వారి అభ్యున్నతికి కృషి చేశామన్నారు. మహిళలు ప్రతి నెల డబ్బులు పొదుపు చేశారని, ఇప్పుడు డిడిఎస్ సంస్థ ఆ మహిళలకు అన్యాయం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘం సభ్యులు బాల్వాడి పిల్లలు, మహిళలకు అప్పట్లో కొన్న భూములు వారికి తెలియకుండా విక్రయాలు చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్యాయానికి గురైన మహిళలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా డిడిఎస్ వరకు మహిళా సంఘాలతో ర్యాలీగా వెళ్లి డిడిఎస్ సంస్థ డైరెక్టర్ రుక్మిణికి వినతిపత్రం అందచేశారు.



మాజీ మంత్రి హరీష్రావును కలిసిన ఎమ్మెల్యే, నాయకులు

## మాజీ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

**జహీరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్రావును గురువారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కలుసుకున్నారు. మాజీ మంత్రిని కలిసిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, మాజీ ఎంపిటిసి రాములు, దత్తురెడ్డి, పీజీ శంకర్ తదితరులు ఉన్నారు.

## పోచమ్మ దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన



పోచమ్మ దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మాధవానంద సరస్వతి

**గుమ్మడిదల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అనంతారం గ్రామంలో పోచమ్మ దేవాలయ నూతన నిర్మాణానికి మాధవానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా గురువారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ నిర్మాణ దాత చిమ్ముల లలిత నరసింహారెడ్డి కుమారులు గోవర్ధన్ రెడ్డి, నరేందర్రెడ్డి ఆర్థిక సహాయంతో దేవాలయ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వేదమంత్రాల ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు తలారి భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, యాదిరెడ్డి, రవీందర్ రెడ్డి, సూర్యనారాయణ, చక్రపాణి, గోపాల్, రమణ, దయాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, శ్రీనివాస్, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిభావంతో కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం



గెలుపొందిన టీం సభ్యులకు నగదు బహుమతిని అందజేస్తున్న వెంకట్గౌడ్

**కొల్చారం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతాంశెట్టిపల్లి గ్రామంలో పీపీఎల్ సీజన్-3 టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన విజేతలకు అప్పాజీపల్లి మాజీ సర్పంచి, కాంగ్రెస్ పార్టీ నేత నాయిని వెంకట్గౌడ్(గజిని) రూ. 25,000 నగదును అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్గౌడ్ మాట్లాడుతూ.. క్రీడల్లో ఓడినా, గెలిచినా క్రీడా నైపుణ్యం అభివృద్ధి చెందుతుందని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడలు క్రమశిక్షణకు దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, రామకృష్ణ, ఉదయ్, గెలుపొందిన టీం సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నాయీ బ్రహ్మణులకు ఉచిత కంటి పరీక్షలు

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

లయన్స్ క్లబ్ సహకారంతో నాయీ బ్రహ్మణుల ఆధ్వర్యంలో గురువారం నాయి బ్రహ్మణులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. నాయీ బ్రహ్మణులకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సొంత ఖర్చులతో చేయించిన అద్దాలను డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్రెడ్డి అందచేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మన్ వెంకట్రావ్, క్లబ్ బాధ్యులు మన్మథ కిషోర్, చంద్రశేఖర్, హమీద్ మల్లేశం, కల్లు గీత కార్మికుల సంఘం జిల్లా కో-ఆర్డినేటర వి నరేందర్, నాయి బ్రహ్మణాలు కల్వేర్ సాయిలు, రాములు, గణపతి, లక్ష్మయ్య, రాజ్ బాల్రాజు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.





డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

## డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా విద్యార్థులతో ర్యాలీ

**గుమ్మడిదల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం జేఏసీ ఆధ్వర్యంలో విద్యార్థులతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నల్లవల్లి, కొత్తపల్లి, గుమ్మడిదలలో నిరసన దీక్షలు కొనసాగాయి. అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో ఊరేగింపుగా వీధుల గుండా తిరుగుతూ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసే సంస్థకి, జీహెచ్ఎంసీకి వ్యతిరేక నినాదాలు చేస్తూ గో బ్యాక్ డంపింగ్ యార్డ్.. సేవ్ ఫ్యూచర్ అంటూ రహదారి వెంట భారీఎత్తున నిరసనలు చేపట్టారు. భారీ ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తమను భవిష్యత్తు కోల్పోకుండా కాపాడాలని వినతిపత్రం ఇచ్చారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసే డంపింగ్యార్డ్ వల్ల ఏ విధంగా నష్టపోతున్నారో వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు అధ్యాపకులు, ఉపాధ్యాయులు, జేఏసీ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, పార్టీలకతీతంగా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్కు వ్యతిరేకంగా వికలాంగుల నిరసన దీక్ష





డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా నిరసన దీక్షలో పాల్గొన్న వికలాంగులు

**గుమ్మడిదల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** మండలంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద జేఏసీ నాయకుల పిలుపు మేరకు మండలంలోని వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా వికలాంగులు పాల్గొని డంపింగ్యార్డ్కు వ్యతిరేకంగా నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకనైనా డంపింగ్ యార్డ్కు అనుమతులు ఎవరు ఇచ్చినా ప్రస్తుతం పాలిస్తున్న పాలకులు తక్షణమే అనుమతులు వెనక్కి తీసుకొని రద్దు చేయాలని తెలిపారు. లేని యెడల రాబోవు రోజుల్లో పచ్చని పంట పొలాలు పండే ప్రాంతం కలుషితమై పూర్తిగా దెబ్బతిని కరువు ప్రాంతం అవతుందని అన్నారు. తక్షణమే డంపింగ్ యార్డ్కు సంబంధించిన అనుమతులను వెనక్కు తీసుకొని రద్దు చేయాలని కోరారు. లేని యెడల రాబోయే రోజుల్లో ఆందోళను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు కుమ్మరి నర్సింలు, మద్దుల హర్షత్ రెడ్డి, జయలక్ష్మి, భూమయ్య, విజేందర్, శ్రీకాంత్ , భారతమ్మ, బీబీ, రమణాచారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** మండల పరిధి జంగరాయి తండాకు చెందిన భీమా ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయం పంపగా గురువారం పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీను,భబ్యా,శంకర్లు బాధిత కుటుంబానికి అందించారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించండి

**ఏఈకి వినతిపత్రం అందజేసిన ఈర్ల రాజు**

**అమీన్పూర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పటేల్ గూడ హరివిల్లు టౌన్షిప్ విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో కిష్టారెడ్డిపేట సబ్ స్టేషన్ ఏఈ రామకృష్ణకు అమీన్పూర్ మండల బీజేపీ అధ్యక్షుడు ఈర్ల రాజు ఆధ్వర్యంలో హరివిల్లు సొసైటీ సభ్యులతో కలిసి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరివిల్లు టౌన్షిప్ సొసైటీ అధ్యక్షుడు కోల రాజు, మాజీ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, హరివిల్లు టెంపుల్ అధ్యక్షుడు నారాయణ, బీజేపీ నాయకులు వెంకటేష్, శ్రీధర్ రెడ్డి, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఏఈకి వినతిపత్రం అందజేస్తున్న బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను బలపర్చాలి

**జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**



మాట్లాడుతున్న గోదావరి అంజిరెడ్డి

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను బలపర్చాని పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సూచించారు. గురువారం సంగారెడ్డి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్కా కొమురయ్యలు పోటీచేస్తున్నారని, భారీ మెజార్టీతో శాసన మండలి తలుపులు తట్టేలా ఉపాధ్యాయులు, పట్టుభద్రుతు మద్దతు పలకాలని సూచించారు. ఈ నెల 14న ఎల్ఎన్ కన్వెన్షన్లో ఉదయం 11 గంటలకు కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్రెడ్డి, మెదక్ ఎంపి రఘునందన్రావు, ఎమ్మెల్యే ఫైల్స్ శంకర్ రావు హాజరవుతున్నారని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు పటాన్చెరు నియోజకవర్గం శ్రీకన్వెన్షన్ లో ఆర్సిపురం పట్టభద్రులను, ఉపాధ్యాయులను కలుసుకుని ప్రచారం నిర్వహిస్తారని చెప్పారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు, వెంకటనరసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్రావు, కులకూరి రాజశేఖర్రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజుగౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు ప్రవీణ్యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ నేతలతో మాట్లాడుతున్న ఎంపిడిఓ మైసూర్నాయక్

## రాజకీయ నాయకులతో ఎంపిడివో సమావేశం

**సిర్గాపూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్లోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులతో ఎంపిడిఓ మైసూర్నాయక్ స్థానిక సంస్థల (ఎంపిటిసి, జడ్పీటిసి) డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలపై సమావేశం అయ్యారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకట్రెడ్డి, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ఝరాసంగం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాచ్నూర్ గ్రామానికి చెందిన శెట్కార్ ప్రకాష్ అనారోగ్యానికి గురవడంతో కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందుకునేందుకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్రావు గురువారం రూ. 5 లక్షల ఎల్ఓసిని శెట్కార్ ప్రకాశ్ కుటుంబ సభ్యులకు అందచేశారు. ఎల్ఓసిని అందుకున్న కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మాణిక్రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## 20న ఉచిత కంటి వైద్య శిబిరం

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఈ నెల 20వ తేదీన శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ నానక్రామ్గూడలోని శంకర్ నేత్రాలయ, జిల్లా అంధత్వ నివారణ సంస్థల నేతృత్వంలో పట్టణంలోని సువర్ణ థియేటర్ రోడ్డులోని శ్రీసత్యసాయి మందిరంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీసత్యసాయి నికేతన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంటి పొరలు వచ్చినవారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తారన్నారు. కంటి పొరలు వచ్చిన వారు ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నంబర్లు, ఇంత వరకు వాడుతున్న మందులను శిబిరానికి తీసుకురావాలని సూచించారు. పూర్తి వివరాలకు 9676171527/9704295198/040-234566/7845878423లను సంప్రదించాలని వారు సూచించారు.

## మిన్పూర్ తండాలో పశువైద్య శిబిరం

**పుల్కల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మిన్పూర్ తండాలో గురువారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరానికి చేరుకున్న పశువులకు డాక్టర్ శివకుమర్ చికిత్సలు అందచేశారు. పాడి పశువులకు గర్భకోశ చికిత్సలు, సాధారణ చికిత్సలు, ఎదకు వచ్చిన పశువులకు ఎదసూదుల, లేగ దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి రైతు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లింగ నిర్ధారణ వీర్యమును (ఎదసూదులు) పశువులు ఎదక వచ్చినప్పుడు సూదులు వినియోగిస్తే పుట్టే దూడలు మేలురకమైన ఆడ దూడలే పుడతాయని, అవి పెరిగి పెద్దయ్యాక పూటకు 6 నుంచి 7 లీటర్ల పాలు ఇస్తాయన్నారు. గోపాలమిత్రల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ సి అర్జునయ్య, గోపాలమిత్ర దప్పు మాణిక్యం రాజు, విఎ, పాడి రైతులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మ ఆదాయం రూ. 47 లక్షలు



ఏడుపాయల ఆలయ హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ హుండీని గురువారం దేవాదాయ శాఖ సహాయ కమిషన్ అంజలిదేవి సమక్షంలో లెక్కించారు. హుండీ ఆదాయం 47లక్షల 33వేల 787 రూపాయలను భక్తులు అమ్మవారికి మొక్కుబడిలో భాగంగా సమర్పించుకున్నట్లు దేవాదాయ శాఖ సహాయ కమిషన్ అంజలిదేవి, ఈఓ చంద్రశేఖర్లు తెలిపారు. ఆలయంలో గోకుల్షెడ్లో శ్రీవెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు వెండి బంగారం మినహా 52 రోజులకుగాను రూ.47,33,787 ఆదాయం సమకూరిందన్నారు.

## నేటి నుంచి హనుమాన్ విగ్రహ పునఃప్రతిష్టాపన పూజలు

**పాపన్నపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఈ నెల 14వ తేదీ నుంచి ప్రసన్నాంజనేయస్వామి విగ్రహ పునఃప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 14న గణపతి పూజ, 15న దేవతా పూజలు 16న హోమాలు విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## ముగిసిన దుర్గామాత ఆలయ వారోత్సవాలు

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** మండల పరిధి జంగరాయిలో జరిగిన దుర్గామాత ఆలయ 11వ వార్షికోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి వడిబియ్యం సమర్పించి, మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం అన్నధాన కార్యక్రమాన్ని చెగుంట పట్టణానికి చెందిన కాళిదాస్,అఖిల కుటుంబసభ్యులు ఆర్థిక సహాయంతో నిర్వహించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కొల్చారం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** మండలపరిధిలోని పైతర గ్రామంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆకుల శ్రీశైలం బ్రెయిన్ స్ట్రోక్తో మృతి చెందాడు. ఈ సమాచారాన్ని పార్టీ మండల అధ్యక్షుడు ఘనపూర్ హరీష్కు తెలపడంతో సకాలంలో స్పందించి.. బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు దయాకర్గౌడ్, నూతన బీజేపీ మండల అధ్యక్షులు హరీష్లు స్పందించి వారి వంతుగా 5,000 రూపాయల ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పైతర గ్రామ అధ్యక్షుడు కోరంపల్లి సురేష్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు పుట్టి ప్రకాష్, బోయిని శీనివాస్, బి.నాగరాజు కె. శిస్తులింగం, కె.శీను, కె.వినోద్, బి.ప్రవీణ్, యం. పున్యదాస్, కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వధువుకు పుస్తెలు, మెట్టెల బహూకరణ

**పాపన్నపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయులు రాజేందర్-పద్మల కుమార్తె సాయి ప్రియ వివాహానికి మాజీ సర్పంచ్ కుమ్మరి జగన్నాథం వధువుకు పుస్తెమెట్టెలను గురువవారం బహుకరించారు. పేదలను ఆదుకోవడం సంతృప్తిని ఇస్తుందని, ఆపదలో ఉన్నవారిని ఆర్థికంగా బలంగా ఉన్నవారు సహకారం అందించాలని జగన్నాథం సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దుర్గదాస్, మాజీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు టప్ప భూమేష్, సాయిరి రామకృష్ణ, కుర్మ యాదగిరి, గడ్డం రాజు, మద్దెల భూమేష్ పాల్గొన్నారు.

## ఇసుల నిల్వలను సీజ్ చేసిన తహసీల్దార్

**పాపన్నపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మంజీరా నది నుంచి అక్రమంగా ఇసుకను తరలించేందుకు నిల్వ ఉంచిన ఇసుకను సీజ్ చేసినట్లు తహసీల్దార్ సతీష్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఎనకపల్లిలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను రాత్రి వేళల్లో అక్కడి నుంచి తరలిస్తూ అక్రమంగా సంపాదిస్తున్నారన్నారు. గ్రామంలో నిల్వ చేసిన 41 ట్రాక్టర్ ఇసుకను సీజ్ చేశామన్నారు.



ఇసుక నిల్వలను సీజ్ చేస్తున్న తహసీల్దార్ సతీష్